# నిజామాబాద్-కామారెడ్డి



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



సోమవారం 13 మే 2024 | 02 పేజీలు


## భారీ ఈదురు గాలులకు ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో టెంట్లు కూలి ఇబ్బందులు ఎదుర్కొన్న పోలింగ్ అధికారులు



2/లో




## భారీ ఈదురు గాలులకు ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో టెంట్లు కూలి ఇబ్బందులు ఎదుర్కొన్న పోలింగ్ అధికారులు

**ఎల్లారెడ్డి ,12 మే ,సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రమైన ఎల్లారెడ్డి జీవదాన్ పాఠశాలలో ఎన్నికలకు ఈవీఎంలను తరలించేందుకు జీవదాన్ పాఠశాలలో భారీగా టెంట్లు వేసి ఏర్పాట్లు చేశారు అధికారులు అందుకు పోలింగ్ అధికారులు సరైన సమయానికి చేరుకున్నారు అనంతరం ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ మొదలైన రెండు గంటల తర్వాత ఎలాంటి పట్టణ కేంద్రంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి భారీగా ఈదురు గాలులు వియ్యడం తో పోలింగ్ అధికారులకు కూర్చోవడానికి ఏర్పాటు చేసిన టెంట్లు కుర్చీలు ఈదురు గాలులకు కూలిపోవడంతో పోలింగ్ అధికారులు , తప్పించుకొని జీవదాన్ పాఠశాల ఆవరణలోకి చేరుకున్నారు , ఈదురుగాలులతో పాటు భారీగా వర్షం కురియడంతో ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ నిలిచిపోయింది, దాంతో ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్ మాట్లాడుతూ పోలింగ్ అధికారులకు తాత్కాలికంగా ఇతర సదుపాయాలను ఏర్పాటు చేసి వారికి ఈవీఎంలను అందజేసి ఆయారూట్లలో ఉన్న 270 పోలింగ్ స్టేషన్లకు చేరుకునే విధంగా పోలింగ్ అధికారులను పోలీసు బందోబస్తు తరలించారు అప్పటికి భారీ వర్షం కురుస్తుండడంతో పోలింగ్ అధికారులు వివి ప్యాడ్స్ తో పాటు ఈవీఎంలు తడవకుండా పక్కన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కప్పుకొని ఇబ్బంది పడ్డారు అనంతరం వర్షం తగ్గడంతో పోలింగ్ అధికారులను ఆయా పోలింగ్ స్టేషన్లోకి బస్సుల ద్వారా ఎన్నికల అధికారులతో పాటు పోలింగ్ అధికారులు తరలి వెళ్లారు.

## వరి ధాన్యపు కొనుగోలు వేగవంతం చేయాలి ....అదనపు కలెక్టర్

**భిక్కనూర్ మే 12 సూర్య మేజర్ న్యూస్:**

వరి ధాన్యపు కొనుగోలును వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ సిబ్బందికి సూచించారు. ఆదివారం మండలంలోని తిప్పాపూర్ గ్రామంలోని స్థానిక సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అకాల వర్షాలు కురుస్తున్నందున అధికారులు, సిబ్బంది ధాన్యపు కొనుగోళ్లలో ఆలస్యం చేయకుండా వెనువెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్ లకు తరలించాలన్నారు. కలెక్టర్ వెంట మండల వ్యవసాయ అధికారి రాధా, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ స్వామి, సొసైటీ సీఈవో శ్రీనివాస్, సొసైటీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.


## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు

**కామారెడ్డి,మే 12 సూర్య మేజర్ న్యూస్ :**

బిక్నూర్ మండలం తిప్పాపూర్, పాల్వంచ మండలం ఫరీద్ పేట్ ,మాచారెడ్డి మండలం లచ్చిపేట్, దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం జిల్లా పౌరసర అధికారి మల్లికార్జున బాబు సందర్శించారు. భిక్కనూరు మండలం తిప్పాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మమేకమయ్యారు. అకాల వర్షాలు వస్తున్నా నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు .రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని ఇన్చార్జిలను ఆదేశించారు. తిప్పాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రానికి రెండు లారీలను సమకూర్చాలని ట్రాన్స్ఫార్మర్ కాంట్రాక్ట్ ను ఆదేశించారు. పాల్వంచ మండలం ఫరీద్ పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో అధికంగా ధాన్యం కుప్పలు ఉన్నందున 10 లారీలను పంపించాలని సూచించారు .మాచారెడ్డి మండలం లచ్చపేటలో కేంద్రంలో 900 బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వాటిని పంపేందుకు లారీలను ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో తాగునీరు ఓఆర్ యెస్ పాకెట్లు ఉంచాలని కోరారు పల్వంచ మండలంలోని సాయి మణికంఠ రైస్ మిల్లును సందర్శించారు. రైస్మిల్ యజమానితో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నుంచి వచ్చిన ధాన్యాన్ని తక్షణమే అన్లోడ్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా పౌరసరఫరాల మేనేజర్ నిత్యానందం సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దారు కృష్ణయ్య శ్రీనివాస్ సహకార సంఘాల సభ్యులు కార్య నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**- ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్**



**ఎల్లారెడ్డి ,12 మే ,సూర్య మేజర్ న్యూస్**

నేడే పోలింగ్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నేడు పోలింగ్ జరగనున్న దృశ్య ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని జీవధాన్ పాఠశాలలో ఈవియంల పంపిణీ ప్రక్రియలో భాగంగా ఆదివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్ మాట్లాడుతూ 270 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, 59 సమస్యాత్మక కేంద్రాల కు గట్టి పోలీసు బందోబస్తు లో అన్ని రూట్లలో ఎన్నికల సిబ్బంది నీ తరలించామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్ తెలిపారు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ,270 పోలింగ్ కేంద్రాల్లో, నాగిరెడ్డిపేట్,, లింగంపేట్ ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలకు పోలీసు బంధువస్థతో ఈవీఎంలను తరలించామని తెలిపారు. జహిరాబాద్ పార్లమెంట్ కు జరగబోయే ఎన్నికలకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు , సర్వం సిద్ధం చేశామని తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నా 270 కేంద్రాల్లో పోలింగ్ , ఏర్పాటు చేశారు. వీటిలో 59 సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించారు, ఆయన మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశామని,పోలింగ్ బృందాలతో పోలింగ్ సామాగ్రితో ఆయా నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాలలో వెళ్లిన అధికారులు సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఏర్పాట్లు చేసుకుంటున్నారు శాంతియుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణ కు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఏ చిన్న సంఘటన జరగకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్ తెలిపారు ,పోలింగ్ అనంతరం ఓటింగ్ పూర్తి కాగానే, ఈవీఎంలను ఇతర మెటీరియల్స్ రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించే విధంగా ఏర్పాటు చేశామని. అక్కడ నుంచి స్ట్రాంగ్ రూములలో భద్రత సిబ్బంది ఆధ్వర్యంలో ఈవీఎంలను భద్రపరిచే విధంగా చర్యలు తీసుకున్నామన్నరు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఐదేళ్ల భవిష్యత్తును గుర్తు ఎరిగి బాధ్యతాయుతంగా 100% ఓటు వేసి తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించాలని ఎల్లాడి ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అన్నారు. సోమవారం జరగనున్న పోలింగ్కు ఓటర్లు తమ ఓటర్ కార్డు లేదా 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి వెంట తీసుకొని పోలింగ్ కేంద్రానికి వెళ్లాలని మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు.270 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు .పోలింగ్ సరళిని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు వెబ్ కాస్టింగ్ ద్వారా నియోజకవర్గాల వారీగా పోలింగ్ సరళిని ప్రజలకు చేరవేస్తామని . డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఉదయమే చేరుకున్న ఎన్నికల సిబ్బందిఅని అన్నారు. వారికి కేటాయించిన బూతుల రూట్ల వివరాలను ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్ వివరించారు . అనంతరం మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించి వారికి కేటాయించిన వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునే విధంగా గట్టి పోలీస్ బందోబస్తు మధ్య పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. ఎన్నికల సామాగ్రి ఈవీఎంలతో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి తరలి వెళ్లే సమయంలో వర్షం రావడంతో ఎన్నికల సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. ఎల్లారెడ్డి లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఉపాధ్యాయులు రెవెన్యూ సిబ్బంది ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లలో విధులు నిర్వహించేందుకు తరలి వెళ్లారు.ఎల్లారెడ్డి నియోజకవర్గానికి. ఎన్నికల సామాగ్రిని పంపించడంలో ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ప్రభాకర్



ఎన్నికల పర్యవేక్షకులు, తాసిల్దార్ మహేందర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- అదనపు కలెక్టర్ చంద్రమోహన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి,మే 12, సూర్య మేజర్ న్యూస్, :**



వర్షాలు పడుతున్న నేపథ్యంలో ధాన్యం రాశులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అధికారులకు సూచించారు. ఆదివారం తన ఛాంబర్లో జిల్లా సహకార పౌరసరఫరాల అధికారులు లారీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న సందర్భంలో దాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కొనుగోలును వేగవంతం చేస్తూ కేంద్రాల్లో దాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తలచిన తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుండి బాయ్స్ మిల్లులకు తరలించవలసిందిగా పౌరసరఫరాల ఉప తహసీల్దాలను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు జిల్లా మేనేజర్ నిత్యానందం ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు డిప్యూటీ తహసిల్దారు తదితరులు పాల్గొన్నారు. కంప్లైంట్ నెంబర్ సందర్శించి కొనుగోలు కేంద్రాలలో దాన్యం రాశులు తూకం వేసి తరలించుటకు సిద్ధంగా ఉన్నందున ప్రతిరోజు 10 లారీలకు తగ్గకుండా ధాన్యాన్ని అన్లోడ్ చేసుకునే విధంగా చూడాలన్నారు.

## నేడే పోలింగ్. ఎన్నికలకు సర్వం సిద్ధం.

**కామారెడ్డి బ్యూరో,మే 12, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో 6,80,921 మంది ఓటర్లు, 791 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, 64సమస్యాత్మక కేంద్రాలు, 27 రూట్లలో తరలివెళ్లిన ఎన్నికల సిబ్బంది ,516 పోలింగ్ కేంద్రాల్లో, జిల్లాలో కామారెడ్డి మద్నూర్ ఎల్లారెడ్డి లలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి తరలిన సిబ్బంది. పోలింగ్ బూతులకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది. 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చు జిల్లా కలెక్టర్ వెల్లడి. జహీరాబాద్ పార్లమెంట్ కు జరగబోయే ఎన్నికలకు జిల్లా అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లాలో 6,80, 921 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 791 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 64 సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు 64 మంది మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశారు. పోలింగ్ బృందాలు పోలింగ్ సామాగ్రితో ఆయా నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాలలో వెళ్లిన అధికారులు సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఈటింగ్ ఏర్పాట్లు చేసుకున్నారు శాంతియుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణ కు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు ఏ చిన్న సంఘటనకు తావు ఇవ్వకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా జిల్లా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేశారు. పోలింగ్ అనంతరము చెక్లిస్ట్ ప్రకారం ఈవీఎంలను ఇతర మెటీరియల్స్ రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించే విధంగా ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి స్ట్రాంగ్ రూములలో ఈవీఎంలను భద్రపరిచే విధంగా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఐదేళ్ల భవిష్యత్తును గుర్తు ఎరిగి బాధ్యతాయుతంగా 100% ఓటు వేసి తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్ అన్నారు. సోమవారం జరగనున్న పోలింగ్కు ఓటర్లు తమ ఓటర్ కార్డు లేదా 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి వెంట తీసుకొని పోలింగ్ కేంద్రానికి వెళ్లాలని మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. జిల్లాలో 516 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు .పోలింగ్ సరళిని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు వెబ్ కాస్టింగ్ ద్వారా నియోజకవర్గాల వారీగా పోలింగ్ సరళిని ప్రజలకు చేరవేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఉదయమే చేరుకున్న ఎన్నికల సిబ్బంది కామారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది ఆదివారం ఉదయం చేరుకున్నారు. వారికి కేటాయించిన బూతుల రూట్ల వివరాలను అధికారులు వివరించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం సమీపంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేశారు .పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలను ఎన్నికల సామాగ్రిని అందజేశారు .